క్లుప్తంగా

ఇళ్లు కోల్పోతున్న బాధితులను ఆదుకోవాలి

ఖమ్మంరూరల్: మండలంలోని జలగంనగర్ వద్ద మున్నేటిపై నిర్మిస్తున్న బ్రిడ్జిలో భాగంగా ఇళ్లు కోల్పోతున్న బాధితులను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని కేవీపీఎస్ పాలేరు డివిజన్ కార్యదర్శి కె.శ్రీను తెలిపారు. జలగంనగర్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బ్రిడ్జి నిర్మాణం వల్ల 150 కుటుంబాల వారు పూర్తిగా నిరాశ్రయులయ్యారని, వారికి తక్షణమే పునరావాసం కల్పించాలని, పక్కా ఇళ్లు నిర్మించి ఇవ్వాలని కోరారు. అదే విధంగా రోడ్డు పక్కన చిన్న చిన్న దుకాణాలు నిర్వహిస్తున్న చిరు వ్యాపారులకు ప్రభుత్వం ఉపాధి కల్పించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కేవీపీఎస్ నాయకులు ఎ.ఉపేందర్, ఎం.కృష్ణ, వెంకటరావు, వై.శ్రీను, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

నివాళి..



నివాళులర్పిస్తున్న నాయకులు

తిరుమలాయపాలెం: మండలంలోని పిండిప్రోలు గ్రామానికి చెందిన సీపీఎం సీనియర్ నాయకుడు గజ్జల వెంకటయ్య 29వ వర్ధంతి సందర్భంగా ఆదివారం ఆయన స్మారక స్తూపం వద్ద సీపీఎం మండల కార్యదర్శి శ్రీను నివాళులర్పించారు. అనంతరం ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు పద్మనాభుల సుధాకర్, కాంపాటి బాబురావు, పప్పుల ఉపేందర్, గుడివాడ నవీన్, కమలమ్మ, చామకూరి వీరన్న, దాసరి మహేందర్, జాల ఉమేష్, లక్ష్మీనారాయణ, మల్లెబోయిన యాదగిరి, కామల్ల వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందు..

నేలకొండపల్లి: మండల కేంద్రంలో ముస్లింలకు ఆదివారం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రియల్టర్ల సంఘం జిల్లా నాయకుడు తెల్లగొర్ల లింగస్వామి మాట్లాడుతూ.. కులమతాలకు అతీతంగా పండగలు జరుపుకోవాలని సూచించారు. అనంతరం లింగస్వామిని ముస్లింలు సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకుడు కాసాని నాగేశ్వరరావు, జమాల్‌సాహెబ్, ఎండీ వాజీద్, అబ్దుల్ నబీ, ఖాసిం సాహెబ్, సైదా, జాన్ మహ్మద్, బాబా మస్తాన్, సత్తార్ తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాల ఆవిష్కరణ



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న నాయకులు

ఖమ్మం సహకారనగర్: జన విజ్ఞాన వేదిక (జేవీవీ) ఆధ్వర్యాన 'శీతల పానియాలు మానండి.. సహజ పానియాలు తాగండి'అంటూ ఆదివారం నగరంలోని పెవిలియన్ గ్రౌండ్‌లో క్రీడాకారులు, వాకర్లకు ఉగాది పచ్చడి పంపిణీ చేసి కరప్రతాలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జేవీవీ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మోహన్, రామారావు, నాయకులు డాన్‌బాస్కో, పురుషోత్తం, శివన్నారాయణ, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

శ్రీవిశ్వావసు సందడి

ఇంటింటా షడ్రుచుల సంబరం
- ఆలయాలకు పోటెత్తిన భక్తులు
- పంచాంగ శ్రవణానికి ప్రజల ప్రాధాన్యం
- నూతన పనులకు పలువురి శ్రీకారం

తెలుగు సంవత్సరాదిని 'శ్రీ విశ్వావసు'నామ సంవత్సరంగా సంప్రదాయాలు ఉట్టిపడేలా ఆదివారం ప్రజలు ఆనందోత్సాహాల నడుమ జరుపుకున్నారు. షడ్రుచుల ఉగాది పచ్చడి తయారు చేసి స్వీకరించడం, ఆలయాలను దర్శించి పూజలు చేయడం, పంచాంగ శ్రవణాన్ని గావించడం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. వివిధ వర్గాల వారికి సంబంధించిన పనులను నూతనంగా చేపట్టారు. – ఖమ్మంగాంధీచౌక్



ఖమ్మంఅర్బన్: మధురానగర్‌లో ప్రత్యేక అలంకరణలో సాయిబాబా..



ఖమ్మంఅర్బన్: ఇందిరానగర్ వద్దగల రామాలయంలో ప్రత్యేక పూజలు

సరదాలు పంచిన తొలి పండుగ

తెలుగు సంవత్సరాది తొలి పండుగ ఉగాది వేడుకలను ప్రజలు సంబరంగా జరుపుకున్నారు. ఉదయాన్నే లేచి ఇళ్లను శుభ్రం చేసి మామిడి తోరణాలు కట్టి అలంకరించారు. షడ్రుచులతో ఉగాది పచ్చడిని తయారు చేసి ప్రసాదంగా దేవుడికి నైవేద్యంగా సమర్పించి, లక్ష్మీదేవి పూజలు చేశారు. కొందరు తమకిష్టమైన దేవాలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తుల సౌకర్యార్థం ఆలయ కమిటీ బాధ్యులు సౌకర్యాలు ఏర్పాటు చేశారు.

పంచాంగ శ్రవణానికి ప్రాధాన్యం

నూతన తెలుగు సంవత్సరాది శోభకృత్ నామ సంవత్సర పంచాంగ శ్రవణానికి ప్రజలు అధిక ప్రాధాన్యం ఇచ్చారు. దేవాలయాలు, ప్రైవేట్ ఫంక్షన్ హాళ్లల్లో పంచాంగ కర్తలు, పండితులు పంచాంగ శ్రవణం చేశారు. పండితులు కొందరు ప్రముఖుల ఇళ్లకు, కార్యాలయాలకు, సంస్థలకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించి వారి గ్రహస్థితులు, పంచాగాలను వినిపించారు. వ్యాపార, పరిశ్రమల రంగాల వారు తమ రంగాలు ఎలా ఉంటాయని పంచాంగ శ్రవణం ద్వారా విశ్లేషించుకోగా, రైతన్నలు ఈ ఏడాది వర్షాలు, అందుకు అనుకూల పంటలు ఎలా ఉంటాయనే అంశాలను తెలుసుకున్నారు.

నూతన పనులకు శ్రీకారం..

ఉగాది రోజున రైతులు సంప్రదాయ పద్ధతుల్లో వ్యవసాయ పనులను ప్రారంభించారు. కొత్త బట్టలు ధరించి పశువులను, ట్రాక్టర్లను, యంత్ర పనిముట్లను కడిగి, అలంకరించి, పూజలు చేసి వ్యవసాయ పనులను ప్రారంభించారు. వ్యాపారులు తాము నిర్వహించుకునే వ్యాపారాలకు సంబంధించిన కొత్త దస్త్రాలకు పూజలు చేశారు.



ఖమ్మంగాంధీచౌక్: ఖమ్మం చాంబర్ ఆఫ్ కామర్స్‌లో నూతన దస్త్రాలను ప్రారంభిస్తున్న వ్యాపారులు



కూసుమంచి రామాలయంలో పంచాంగ శ్రవణం వినిపిస్తున్న అర్చకులు



ఖమ్మంఅర్బన్: యూపీహెచ్ కాలనీలో గోపూజ చేస్తున్న భక్తులు



ఖమ్మం: గుంటు మల్లన్న స్వామిని దర్శించుకుంటున్న భక్తులు



స్తంభాద్రి దేవాలయంలో బారులుదీరిన భక్తులు



ఖమ్మంమయూరిసెంటర్: బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో..



ఖమ్మం: భక్తులకు మజ్జిగ పంపిణీ చేస్తున్న గుంటు మల్లన్న ఆలయ నిర్వాహకులు



నేలకొండపల్లి: రామదాసు ధ్యాన మందిరంలో పూజలో పాల్గొన్న భక్తులు



ఖమ్మంఅర్బన్: అంకమ్మదేవాలయంలో అర్చకులను సన్మానిస్తున్న కమిటీ సభ్యులు



ఖమ్మం మామిళ్లగూడెం: వీడీవోస్ కాలనీలో.. ఇండియన్ రెడ్ క్రాస్ బాధ్యులు

అమ్మవారి దర్శనానికి పోటెత్తిన భక్తులు



కోటమైసమ్మ ఆలయం వద్ద భక్తుల కోలాహలం

కామేపల్లి: మండలంలోని కొత్తలింగాల గ్రామంలో కొలువైన శ్రీ కోటమైసమ్మ అమ్మవారి దర్శనానికి ఆదివారం భక్తులు పోటెత్తారు. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని నిర్వహించే జాతర ఉత్సవాలు రెండో రోజు ఉదయం నుంచి రాత్రి వరకు వైభవంగా జరిగింది. ఆలయ పూజారి పుల్లయ్యశర్మ ఆధ్వర్యాన విఘ్నేశ్వరపూజ, పంచామృతాభిషేకాలు, కుంకుమ పూజ, మంత్రపుష్పం వంటి ప్రత్యేక పూజలు నిర్వహించగా.. భక్తులు అమ్మవారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు సౌకర్యాలను ఆలయ నిర్వాహణాధికారి నల్లమోతు శేషయ్య ఏర్పాట్లు చేయగా.. ఎస్సై సాయికుమార్ పోలీస్ బందోబస్త్ నిర్వహించారు. ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియానాయక్ పాల్గొని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కోటమైసమ్మ దేవాలయ మాజీ చైర్మన్ మల్లెంపాటి శ్రీనివాసరావు, సామా మోహన్‌రెడ్డి, దుద్దుకూరి రాంబాబు, అజ్మీరా రాజునాయక్, కాట్రాల రాంబాబు, ఆదూరి ప్రసాద్, పుచ్చకాయల ఉదయ్‌కుమార్, జాటోత్ జాయ్‌లూసీ పాల్గొన్నారు.

మహిళలకు చీరల పంపిణీ

ఖమ్మం మామిళ్లగూడెం: ఉగాది పండుగ సందర్భంగా ఆదివారం సీపీఎం ఖమ్మం డివిజన్ కమిటీ ఆధ్వర్యాన ఉగాది పచ్చడి తయారు చేసి పార్టీ కార్యకర్తలకు అందజేశారు. బీవీకే ట్రస్ట్ మేనేజర్ వై.శ్రీనివాసరావు సహకారంతో మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సీపీఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ.. ప్రజల జీవితాల్లో ఆనందం నింపేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలు రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్, డివిజన్ కార్యదర్శి వై.విక్రమ్, నాయకులు రమేష్, సుబ్బారావు, ఝాన్సీ, బషీర్, తిరుపతిరావు, మీరా సాహెబ్, నవీన్‌రెడ్డి, శ్రీనివాసరావు, సుదర్శన్, నాగులుమీరా, ఉపేందర్, లక్ష్మీనర్సయ్య, యాకయ్య, బేగం, తదితరులు పాల్గొన్నారు.



చీర అందజేస్తున్న నున్నా నాగేశ్వరరావు

పేద ముస్లింలకు రంజాన్ తోఫా పంపిణీ



ఖమ్మంగాంధీచౌక్: రంజాన్ కిట్లు అందిస్తున్న ఇండియా ఫౌండేషన్ ప్రతినిధులు

ఖమ్మం వన్‌టౌన్/ఖమ్మంగాంధీచౌక్/ఖమ్మంమామిళ్లగూడెం: ముస్లింలకు అతి పవిత్రమైన రంజాన్ పండుగ సందర్భంగా సిటీ కాంగ్రెస్ ఓబీసీ చైర్మన్ బాణాల లక్ష్మణ్–అనిత దంపతుల ఆధ్వర్యాన ఆదివారం నగరంలోని పలు ముస్లిం కుటుంబాల ఇంటికి వెళ్లి రంజాన్ తోఫాలను అందజేశారు. అలాగే ఫీడ్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యాన ఆదివారం రంజాన్ కిట్లను పంపిణీ చేశారు. పౌరహక్కుల సంఘం సభ్యులు, మిసెస్ ఇండియా ఎంఏ ఫర్హా ఆధ్వర్యాన నగరంలోని బల్లేపల్లి తదితర ప్రాంతాల్లో ముస్లింలకు కిట్లను పంపిణీ చేశారు. అంతేకాక స్థానిక కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ ఆధ్వర్యాన 46వ డివిజన్ పరిధిలోని ముస్లిం కుటుంబాలకు రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావుతో కలిసి డీసీసీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ రంజాన్ తోఫా పంపిణీ చేశారు.

ప్రజలకు చేరువలో మున్సి'పాలన'

ఖమ్మంమయూరిసెంటర్: నగర ప్రజలకు పరిపాలనను దగ్గరగా చేసేందుకు జోనల్ విధానాన్ని తీసుకొచ్చినట్లు మేయర్ పునుకొల్లు నీరజ అన్నారు. ఆదివారం ఉగాది పండుగను పురస్కరించుకుని నగరంలోని పాత మున్సిపల్ కార్యాలయంలో సౌత్ జోన్ కార్యాలయాన్ని కేఎంసీ కమిషనర్ అభిషేక్ అగస్త్య, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహరతో కలిసి మేయర్ పునుకొల్లు నీరజ ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్, కమిషనర్ మాట్లాడుతూ.. రానురాను నగరం విస్తరిస్తున్న నేపథ్యాన ప్రజలు ఏ సేవలకైనా కేఎంసీ కార్యాలయం వరకు రావాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. దీంతో సమయం వృథా కావడంతో పౌరసేవల్లో కొంత ఆలస్యం అవుతున్నట్లు పేర్కొన్నారు.మొత్తం ఐదు జోన్‌లను ఏర్పాటు చేయడం చేయగా.. సౌత్ జోన్ కార్యాలయాన్ని తొలి కార్యాలయంగా ప్రారంభించామని, దీని పరిధిలో 18, 23, 24, 25, 26, 37, 38, 39, 40, 42 డివిజన్లు ఉంటాయని, ఆయా డివిజన్ల ప్రజల సమస్యలు, సేవలు ఇక్కడ నుండే అందించబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ అహ్మద్ షఫీ ఉల్లా, ఈఈ కృష్ణాలాల్, డీఈ ధరణికుమార్, ఏఈఈ తేజ, టీఎంసీ పి.సుజాత తదితరులు పాల్గొన్నారు.



సౌత్‌జోన్ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న మేయర్ నీరజ, కమిషనర్ అభిషేక్ అగస్త్య

ప్రారంభోత్సవాలు..

ధాన్యం కొనుగోలు కేంద్రం..

కూసుమంచి: మండలంలోని జక్కేపల్లి గ్రామంలో సహకార సంఘం ఆధ్వర్యాన ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆదివారం సంఘం అధ్యక్షుడు నలబోలు చంద్రారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు దళారులను ఆశ్రయించకుండా కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం సీఈఓ వీరారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

చలివేంద్రం..

నేలకొండపల్లి: మండల కేంద్రంలో భక్తరామదాసు సర్వీస్ సొసైటీ ఆధ్వర్యాన ఆదివారం చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రతినిధులు మాట్లాడగా.. తొలి రోజు స్థానిక ఎస్‌బీఐ బ్యాంక్ మేనేజర్ బి.వెంకటేశ్వర్లు మజ్జిగ పంపిణీ చేశారు. సొసైటీ అధ్యక్షుడు వి.రామారావు, ఉపాధ్యక్షుడు తెల్ల గొర్ల లింగస్వామి, కార్యదర్శి గెల్లా వెంకటరమణ గుప్తా, కోశాధికారి రవీంద్రబాబు, షేక్ ఖాసింసాహెబ్, వెంకన్న, దేవీప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

నగరంలో సినిమాలు

తిరుమల	కోర్ట్
వినోద	మ్యాడ్ స్క్వేర్, ఛావా
సాయిరాం	వీర ధీర శూర
ఆదిత్య	రాబిన్‌హుడ్
శ్రీనివాస	ఎల్2:ఎంపురాన్

– ఖమ్మంగాంధీచౌక్

నేటితో ముగియనున్న రాయితీ గడువు

- సెలవులోనూ పన్ను చెల్లింపులకు అవకాశం
- పన్ను బకాయిల వడ్డీపై 90 శాతం రాయితీ

ఖమ్మంమయూరిసెంటర్: ఆస్తి పన్ను చెల్లింపుదారులకు, ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లించే స్థల యజమానులకు ప్రభుత్వం ప్రకటించిన రాయితీ అవకాశం సోమవారంతో ముగియనుంది. ఆస్తి పన్ను బకాయిలను ఒకేసారి చెల్లిస్తే వడ్డీపై 90 శాతం రాయితీ కల్పిస్తూ ప్రభుత్వం ఇటీవల ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో నగరంలో ఈ రాయితీ పొందేందుకు 17,740 అసెస్‌మెంట్‌లు ఓటీఎస్‌కు అర్హులుగా ఉన్నట్లు అధికారులు గుర్తించారు. సోమవారం సాయంత్రం వరకు పన్ను బకాయిలను చెల్లించిన వారు ఈ రాయితీని పొందనున్నారు. నగరంలో మొత్తం 88,260 అసెస్‌మెంట్లు ఉండగా.. ఇప్పటి వరకు 53,420 అసెస్‌మెంట్లకు సంబంధించి రూ.30.21 కోట్ల పన్నులను చెల్లించారు. ఇంకా 34,840 అసెస్‌మెంట్ల పన్నులు వసూలు కావాల్సి ఉంది. వీరు గడువులోపు చెల్లించకుంటే మరింత వడ్డీ పడే అవకాశం ఉంటుందని అధికారులు పేర్కొంటున్నారు. ఇక ఏప్రిల్‌లో ప్రభుత్వం కల్పించే ఐదు శాతం రాయితీని కూడా వీరు పొందే అవకాశం ఉండదంటున్నారు. రంజాన్ సెలవు ఉన్నప్పటికీ పన్నుల చెల్లింపుదారుల కోసం అన్ని సెంటర్లలో పన్నుల వసూళ్ల కేంద్రాలు తెరిచి ఉంటాయని, నగర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కేఎంసీ కమిషనర్ అభిషేక్ అగస్త్య పేర్కొన్నారు. ఇక ఎల్ఆర్ఎస్ ఫీజుపై 25 శాతం రాయితీకి గడువు నేటితో ముగియనుండగా.. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో)		ఆకుకూరల కట్టలు (రూ.ల్లో)	
టమాట	20	బచ్చలికూర	4
వంకాయ	24		20
బెండకాయ	24	పాలకూర	4
పచ్చిమిర్చి	30		20
కాకర	38	చుక్కకూర	4
బీట్‌రూట్	24		20
బీర	48	తోటకూర	4
దొండ	30		20
పొట్లకాయ	40	గోంగూర	3
చిక్కుడు	70		20
గోరుచిక్కుడు	38	మెంతికూర	3
క్యాబేజీ	20		20
క్యాలీఫ్లవర్	35	కొత్తిమీర	1
ఆలుగడ్డ	28		25
చామగడ్డ	48	పుదీన	1
క్యారెట్	28		20
క్యాప్సికం	48	–ఖమ్మం వ్యవసాయం	

దారంతా ధాన్యమే..!





పెరికసింగారం వద్ద సాగర్ కాలువ వంతెనపై ఆరబోసిన ధాన్యం

వరి కోతలు ముమ్మరమయ్యాయి. దీంతో రైతులు తమ ధాన్యాన్ని రహదారులపై ఆరబోస్తుండడంతో దారంతా ధాన్యమే దర్శనమిస్తున్నాయి. రైతులకు కల్లాలు లేకపోవడంతో వారు ధాన్యాన్ని రహదారులపైకి తరలిస్తున్నారు. ఈ క్రమంలో వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు అధికారులు సైతం వాహనాలు ప్రమాదాలకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. – కూసుమంచి

తపాలా సేవలు తెలిసేలా..

మన తపాలా- మన సేవలు పేరిట ప్రత్యేక పుస్తకం
- తపాలా పథకాలు, సేవలపై రూపకల్పన
- ఉమ్మడి జిల్లాలోని ప్రభుత్వ శాఖల్లో పుస్తకాల పంపిణీ
- పలువురి ప్రశంసలతో పెరిగిన ఖమ్మం డివిజన్ పోస్టల్ ఉన్నతి


ఖమ్మంగాంధీచౌక్: 'తక్కువ సంపాదించే వారి కన్నా తక్కువ పొదుపు చేసే వారికే ఎక్కువ ఆర్థిక ఇబ్బందులు వస్తాయి'అని జాతిపిత మహాత్మా గాంధీ అన్నారు. ప్రతి ఒక్కరూ తాము సంపాదించే దానిలో కొంతైనా పొదుపు చేసుకోవడం అలవాటు చేసుకుంటే అనేక ప్రయోజనాలు ఉంటాయనేది అక్షర సత్యం. అందుకు అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం భారతీయ తపాలా శాఖ పేరిట 170 ఏళ్ల క్రితమే ఏర్పాటు చేసి నిర్వహిస్తోంది. 1,64,972 పోస్టాఫీసులతో ప్రపంచంలో కెల్లా అతి పెద్ద తపాలా వ్యవస్థగా విరాజిల్లుతుండగా.. నూతన సాంకేతిక విధానాలను అందిపుచ్చుకుంటూ అన్ని వర్గాల ప్రజల ఆర్థిక పరిస్థితులను మెరుగుపర్చేలా పథకాలను అమలు చేస్తున్నారు. ఈ పథకాలన్నీ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అమలు చేస్తున్న తీరు, తపాలా సేవలపై తపాలా సూపరింటెండెంట్ వి.వీరభద్రస్వామి ఒక పుస్తకాన్ని రూపొందించారు.

సేవలపై రూపకల్పన..

ఉమ్మడి ఖమ్మం జిల్లా తపాలా సేవలపై 'మన తపాలా – మన సేవలు'పేరిట 25 పేజీల పుస్తకాన్ని రూపొందించారు. పోస్టాఫీస్ నిర్వహిస్తున్న తొమ్మిది రకాల సేవింగ్ బ్యాంకు పథకాలు, ఐదు రకాల బీమా పథకాలు, ఇండియా పోస్టు పేమెంట్ బ్యాంకు సేవలు, నాలుగు రకాల మెయిల్ సర్వీసులు, ఆధార్, మైస్టాంప్, పాస్ పోర్టు, కామన్ సర్వీసెస్ వంటి సర్వీసుల గురించి వివరించారు. ఉమ్మడి జిల్లాలో వివిధ రూపాల్లో తపాలా సేవలను మొత్తం 9.43 లక్షల మంది వినియోగించుకుంటునట్లు తెలిపారు.

2 వేల పుస్తకాల పంపిణీ


ఖమ్మం పోస్టల్ డివిజన్ ఆధ్వర్యాన మన తపాలా – మన సేవలపై రూపొందించిన 2 వేల పుస్తక ప్రతులను ఉమ్మడి జిల్లాలోని పలు ప్రభుత్వ శాఖలకు పంపిణీ చేశారు. పుస్తకాల పంపిణీ తరువాత పీఎల్ఐ, ఆర్‌పీఎల్ఐలలో చేరే వారి సంఖ్య పెరుగుతుండగా.. తపాలా ప్రగతిని వివరిస్తూ పుస్తకాన్ని రూపొందించడం అభినందనీయమని పలువురు అధికారులు ఖమ్మం డివిజన్ పోస్టల్ అధికారికి కితాబు ఇచ్చారు.



మన తపాలా - మన సేవలు పేరిట రూపొందించిన పుస్తకం

కలెక్టర్ ప్రశంసలు..

మన తపాలా – మన సేవలు పేరిట రూపొందించిన తొలి పుస్తకాన్ని తపాలా అధికారులు కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్‌కు అందించి పుస్తక ఉద్దేశం, లక్ష్యాన్ని వివరించారు. ఈమేరకు అధికారులను అభినందించి ప్రభుత్వ శాఖల ద్వారా తపాలా సేవలను ప్రజల్లోకి తీసుకుపోయి వారి జీవన విధానాన్ని మెరుగుర్చాలని సూచనలు చేశారు.



పుస్తకాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్(ఫైల్)

తపాలా ఉన్నతి పెరిగింది



మన తపాలా – మన సేవలు పుస్తకం ఖమ్మం డివిజన్ పోస్టల్ ఉన్నతిని పెంచింది. తపాలా అందిస్తున్న సేవలు, ప్రభుత్వ పథకాలు వంటి అంశాలను అందులో పొందు పర్చడంతో పాటు, ఆయా పథకాల అమలులో ఖమ్మం డివిజన్ ప్రగతి వివరాలను కూడా పొందుపరిచాం. దీంతో తపాలా సేవలపై ప్రజల్లో మరింత అవగాహన పెరుగుతుంది.

– వి.వీరభద్ర స్వామి, పోస్టాఫీస్ సూపరింటెండెంట్

మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా, లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నెంబర్లకు ఉదయం 7-00 గం॥ల నుండి రాత్రి 8-00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే చర్యలు తీసుకోబడును.

జి. శ్రీనివాస్, ACM - 70754 60585 రమేష్, ACO-9059115968
ఖమ్మం ఎస్ ఉపేందర్ - 99591 24151 వైరా ఐ. రాందాస్ - 98898 8184
పాలేరు ఎం. రామకృష్ణ - 85220 39990 సత్తుపల్లి జి. బాబు - 79979 58225
టోల్‌ఫ్రీ నెం. : 1800 270 1083

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
Land Line : 08742-282823 / 24

మీరు సాక్షిలో వివాహ, జన్మదిన, పదవీ విరమణ, విదేశీ పర్యటన, స్వదేశాగమనం, అవార్డు గ్రహీతలకు శుభాకాంక్షలు, మీ ఆత్మీయులకు శ్రద్ధాంజలి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, బహిరంగ ప్రకటనలు, అతి తక్కువ ఖర్చుతో కొండత స్పందన లభించే క్లాసిఫైడ్ యాడ్స్ ఇవ్వదలచినచో మీరు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు : ఎన్. నాగశేషు, యాడ్స్ మేనేజర్- 99122 20600

ఎన్. శేషయ్య - 99121 99148
జి. నర్సింహారెడ్డి - 97054 44181
ఎస్.కె. పాషా - 97054 44182
పి. నందకుమార్ - 90102 99957